# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరిస్తా
- ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, డిసెంబర్ 19: అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రీమియం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఐసీడీఎస్ పురోగతిపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో సమస్యలు లేని అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చడానికి చొరవ తీసుకుంటానన్నారు. సంక్షేమంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర, ఐసీడీఎస్ పాత్ర గొప్పదని ప్రశంసించారు. 23 ఎండ్ల క్రితం రాజకీయాల్లోకి వస్తే మహిళ ఎం చేస్తుందని ఎంతో మంది ఎగతాలి చేశారన్నారు. పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చునని



ఐసీడీఎస్ సమీక్షాసమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

తెలిపారు. సెంటర్లవారీగా సమగ్ర నివేదిక తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వినీతా దేవి, జల్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఫర్హానాజ్, కార్పొరేటర్ లావణ్య, సూపర్ వైజర్లు అనిత, నారాయణమ్మ, సావిత్రి, జ్ఞానకుమారి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## కిషన్‌రెడ్డిని కలిసిన డీసీసీబీ చైర్మన్ సత్తయ్య


పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్తయ్య తదితరులు

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 19 : జిల్లా సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన కొత్తకుర్మ సత్తయ్య మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఎలిమినేడులోని ఆయన వ్యవసాయక్షేత్రంలో మంగళవారం కలిశారు. పుష్పగుచ్ఛాలందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు వంగేటి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆహ్వానం



చేవెళ్ల రూరల్, డిసెంబర్ 19 : దేవునిఎర్రవల్లి గ్రామంలో నేటి నుంచి ఆదివారం వరకు నిర్వహించనున్న గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలకు హాజరు కావాల్సిందిగా మంగళవారం సర్పంచ్ మాణిక్యరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు స్పీకర్ ప్రసాద్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

## నర్సరీలను సంరక్షించుకోవాలి


క్రీడా ప్రాంగణాలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ ప్రభాకర్

శంకర్‌పల్లి, డిసెంబర్ 19 : గ్రామాల్లోని నర్సరీలను సంరక్షించుకోవాలని డీఆర్‌డీఏ ఈడీ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని మోకిల గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మొక్కలను సంరక్షించుకోవాలన్నారు. క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య, సర్పంచ్ సుమిత్రా మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 19: స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ మూడో వార్డు పరిధి సంతోష్‌నగర్ కాలనీలోని 40 లెప్రసీ కుటుంబాలకు మంగళవారం రివైలబుల్ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సాయం అందించారు. స్థానిక కౌన్సిలర్ మోతె మణెమ్మ, ట్రస్టీ టీ రవితో కలిసి నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎల్‌పీ-టీఎస్ ప్రెసిడెంట్ ఎం రమేశ్, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని 68813టీం సభ్యుడు ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయ నాయకుల చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో పరమేశ్, రాజు, చంద్రశేఖర్, ఆనంద్, మహేశ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయం

షాబాద్, డిసెంబర్ 19: ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేసిన కొరివి కృష్ణస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నానాజీపురం లింగం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో కొరివి కృష్ణస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించచారరు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాలమాకుల మాసయ్య, సంఘం నాయకులు వెంకటయ్య, శ్రీనివాస్, జనార్దన్, యాదగిరి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి

కందుకూరు. డిసెంబర్ 19 : ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భార్గవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాభోదన ఎలా కొనసాగుతుంది.. ఎమైన సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు కొనసాగుతున్న పాఠశాల గదులకు వెళ్లి పరిశీలించారు. వంట గదులతో పాటు మూత్ర శాలలు పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని విద్యాధికారి మనోహర్, ప్రిన్సిపాల్ భార్గవిని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు పెంచాలని ప్లకార్డులతో నిరసన

హయత్‌నగర్, డిసెంబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రయాణికులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందున ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో ప్లకార్డులతో వనస్థలిపురం బస్‌స్టాప్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హర్షించదగ్గ విషయమన్నారు. కానీ ప్రభుత్వమే ప్రయాణికులను మోసం చేస్తూ క్రమేపీ బస్సుల సంఖ్యను తగ్గిస్తూ ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్ మార్చి డీలక్స్ బస్సులుగా మార్చి దోపిడీకి పాల్పడుతుందన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట్ల గిరిధర్, భక్తులు నాగార్జున గౌడ్, మేకల శ్రీకాంత్, వినోద్, యాదయ్య గౌడ్, శశిపాలరావు, యాదగిరి, నరేశ్ గౌడ్, రాజు, సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

శంకర్‌పల్లి, డిసెంబర్ 19 : గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను విశ్వసనీయ సమాచారం మేరకు డీఐ నాగరాజు ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. బీహార్ రాష్ట్రానికి చెందిన పప్పు అలం(34), తబ్రేజ్ (30)కుర్షీద్(53)నిందితులు మండలంలోని మోకిల గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం బీహర్ నుంచి గంజాయి తెచ్చి దొంతాన్‌పల్లి గ్రామ శివారులో గల కళాశాల విద్యార్థులు, మున్సిపాలిటీ పరిధిలోని యువతకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో సమాచారమందుకున్న డీఐ నాగరాజు, డీఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి ముగ్గురుని అదుపులోకి తీసుకుని 560 గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు అరెస్టు

ఎల్బీనగర్, డిసెంబర్ 19: డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను ఎల్బీనగర్ ఎస్ఓటీ, చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ భీమవరానికి చెందిన కునపరాజు లక్ష్మీనర్సింహారాజు, హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన జలీమ్ శ్యామ్‌రాయ్ గోవాకు చెందిన డ్రగ్ పెడ్లర్ హబీబ్‌తో కలిసి చైతన్యపురి ప్రాంతంలో డ్రగ్స్‌ను సరఫరా చేసేందుకు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు చైతన్యపురిలో లక్ష్మీనర్సింహారాజును, జలీమ్ వ్యామ్‌రాయ్‌ను పట్టుకుని వారి నుంచి 5 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, ఎల్ఎస్‌డీ, బ్లోట్స్ 4, రెండు సెల్‌ఫోన్లు, సీజ్ చేశారు. మరో డ్రగ్ పెడ్లర్ గోవాకు చెందిన హబీబ్ పరారయ్యాడు. ఈ మేరకు వీరిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసులను నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పార్కులో ఆక్సిజన్ మొక్కలు నాటండి

ఆర్కేపురం, డిసెంబర్ 19 : చిత్రలేఅవుట్ కాలనీ పార్కులో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలంలో ఆక్సిజన్ మొక్కలు నాటాలని జీహెచ్‌ఎంసీ (సీహెచ్ఓ) చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ సునంద తెలిపారు. చిత్రలేఅవుట్ కాలనీలోని పార్కును పరిశీలించి మాట్లాడారు. ఖాళీ స్థలంలో ఆక్సిజన్ మొక్కలు నాటి, బెంచీలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా కాలనీలో కుక్కల బెడద లేకుండా చూడాలని ఎల్బీనగర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రావు, మేనేజర్ సత్యనారాయణ, పావని, పార్కు కాంట్రాక్టర్ జెర్సీ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

ఆర్కేపురం, డిసెంబర్ 19 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ సూచించారు. మంగళవారం డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగం డీఈ విజయ్, ఏఈ ప్రశాంతితో కార్పొరేటర్ సమావేశమై డివిజన్‌లో ఇంజినీరింగ్‌కి సంబంధించిన అభివృద్ధి పనులు గురించి చర్చించి, పెండింగ్ పనులు, సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి మంగళవారం వార్డు కార్యాలయంలో సరూర్‌నగర్ దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కాలనీవాసులు శ్రీధర్‌రాజ్, మాధవరెడ్డి, హనుమంత్‌రాయుడు, శ్రీనివాస్, స్వామిరావు, శ్రీరాములు, మోహనచారి, రాములు, మారయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ పద్మావతి కాలనీ నూతన కార్యవర్గం

హయత్‌నగర్, డిసెంబర్ 19: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ పద్మావతి కాలనీ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా బత్తుల మహేశ్ గౌడ్ ఎన్నికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కాలనీ నూతన కార్యవర్గం సభ్యులు హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డిని కలిశారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా బి.సుదర్శన్‌రెడ్డి, ఆర్.కాశయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జె.ఉపేందర్ నేత, సంయుక్త కార్యదర్శిగా జి.కుమారస్వామి యాదవ్, కోశాధికారిగా ఎస్.అజయ్ కుమార్ గౌడ్, ఎన్.మదనాచారి ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో వేగంగా అభివృద్ధి పనులు

బడంగ్‌పేట, డిసెంబర్ 19: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ వైఎస్‌ఆర్ పార్కు వద్ద హెచ్‌ఎండీఏ నిధులతో వేస్తున్న రోడ్డును కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని.. నాణ్యత పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు.